

స్పష్టత లేని 'ఉచిత గ్యాస్'

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్‌లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలోనే ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ దీపావళి (అక్టోబర్ 31) నుంచి ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. కర్నూలు జిల్లాలో 6.74 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 2.4 లక్షల దీపం కనెక్షన్లు కూడా ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 5.77 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 1.55 లక్షల దీపం కనెక్షన్లు, 33,732 పిఎం ఉజ్వల యోజన కనెక్షన్లు ఉన్నాయి. తొలుత గ్యాస్ సిలిండర్‌ను మామూలుగా డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.25 రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుదారుల ఖాతాలో జమ చేసేలా నిర్ణయించింది. మూడు ఉచిత సిలిండర్లు కూడా ఒక దాని తరువాత ఒకటి కాకుండా నాలుగు నెలలకాలానికి ఒక సిలిండర్ చొప్పున ఇవ్వనున్నారు. దీపావళి రోజు నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీని ప్రారంభించనున్నారు. అందు కోసం మూడు రోజుల ముందు నుండే సిలిండర్ల బుకింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు డిబిటి ద్వారా లబ్ధిదారుల ఖాతాకు సిలిండర్ సొమ్మును జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మూడు బ్లాక్ పీరియడ్లుగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఏప్రిల్ నుంచి జులై వరకూ ఒక పీరియడ్, ఆగస్టు నుంచి నవంబర్ వరకూ ఒక పీరియడ్, డిసెంబర్ నుంచి మార్చి వరకూ ఒక పీరియడ్‌గా నిర్ణయించారు. ఒక్కో పీరియడ్‌లో ఒక్క ఉచిత గ్యాస్ సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నారు. డిబిటి విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తే ప్రభుత్వం సిలిండర్ కొనుగోలు చేసిన మొత్తాన్ని ఖాతాల్లో జమచేయకపోతే ఎలా అని వినియోగదారుల నుంచి సందేహం వ్యక్తం అవుతోంది. ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు రాక పోవడంతో ఈ పథకానికి అర్హులు ఎవరనేది స్పష్టత రాలేదు. విధివిధానాలు వచ్చే వరకూ తాము ఎలాంటి చర్యలు తీసుకోలేమని పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.

మద్యంపై తమ్ముళ్ల కన్ను : మంచి లాభాలు ఉన్న ప్రయివేటు మద్యం దుకాణాలపై తెలుగు తమ్ముళ్ల కన్ను పడింది. దుకాణాలకు దక్కించుకునేందుకు ముందు నుంచీ విశ్వప్రయత్నాలు చేశారు. లాటరీలో దుకాణం రాకుంటే ఇతర మార్గాల్లో దుకణాలను దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. అప్పటికీ కుదరకపోతే దుకాణంలో వాటా ఇవ్వాలని దుకాణదారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలను, నంద్యాల జిల్లాలో 105 దుకాణాలను, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 204 మద్యం దుకాణాలను ఈ నెల 14న లాటరీ ద్వారా కేటాయించారు. 16 నుంచి నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చింది. ఆ లాటరీల్లో తెగులు తమ్ముళ్లకు దుకాణాలు అంతంత మాత్రమే దక్కాయి. దీంతో కొందరు టిడిపి నాయకులు మాత్రం అధికారం మాది..మద్యం దుకాణాలు కూడా మావే అంటూ విర్రవీగుతున్నారు. కొన్ని చోట్ల 30 శాతం వాటా ఇచ్చేందుకు దుకాణ దారులపై బెదిరింపులకు పాల్పడి దుకాణాలు తెరచకునేందుకు రాజకీయ అనుమతినిచ్చారు. వాటాకు ఒప్పుకోకుంటే దుకాణాన్ని తెరచు కునేందుకు అనుమతి ఇవ్వడం లేదు. కొన్ని ప్రాంతాల్లో టిడిపి వారే దుకాణాన్ని దక్కించుకున్నా తమ వర్గం వారు కాకపోవడంతో దుకాణాల నిర్వహణను అడ్డుకున్నారు.

అవీ..ఇవీ..అన్నీ..

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.



సర్వర్‌తో సమస్యలు..

- తలలు పట్టుకున్న ఉన్నతాధికారులు
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉల్లి దిగుబడులు
- ఉల్లి దిగుబడులతో నిండిన వ్యవసాయ మార్కెట్



ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు వ్యవసాయ మార్కెట్ 35 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉల్లి దిగుబడులు పోటెత్తాయి. ఒక్కసారిగా మార్కెట్ అంతా ఉల్లి దిగుబడులతో నిండిపోయింది. గతేడాది అక్టోబర్‌లో 52906 క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది అక్టోబర్ మాసం ముగియకముందే ఇప్పటికే 1,82,367 క్వింటాళ్ల ఉల్లి వచ్చింది. ఇంత దిగుబడులు వస్తాయని ఎవ్వరు ఊహించలేదు. అలాంటి దిగుబడులతో కర్నూలు వ్యవసాయ మార్కెట్ కిటకిటలాడుతుంది.


సర్వర్‌తో సమస్యలు: ఈనాం టెండర్లు నిర్వహించడం వల్ల తక్‌పట్టి త్వరగా వస్తుంది. తద్వారా వెంటనే కాట నిర్వహించడం వల్ల మార్కెట్‌లో సరుకును త్వరగా బయటకు పంపడానికి వీలవుతుంది. కానీ ఈనాం సర్వర్ పని చేయక అంతరాయంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తెస్తున్న పంటలకు అంతరాయం ఏర్పడింది. ఈ సమస్య పూర్తి అయితే కానీ టెండర్లు త్వరితగతిన పూర్తికావు. ప్రస్తుతం కర్నూలు మార్కెట్‌లో ఆఫ్ లైన్ ద్వారా టెండర్లు నిర్వహిస్తుండటం వల్ల అనుకున్న సమయానికి టెండర్ పాటలు అందించపోవడం కాటాలు నిర్వహించకపోవడం వల్ల పంట మొత్తం మార్కెట్‌లో నిలిచిపోతుంది. ఆన్ లైన్ విధానం త్వరగా పని చేస్తే సమస్య ఉండదు. ఆన్ లైన్ విధానం పనిచేస్తే కానీ సమస్య పరిష్కారం అయ్యేలా లేదని కమిషన్ దారులు వ్యాపారులు తెలుపుతున్నారు.

తలలు పట్టుకున్న ఉన్నతాధికారులు: ఆన్‌లైన్ విధానం పని చేయకపోవడం వల్ల మార్కెట్ ఉల్లితో నిండిపోయింది. మార్కెట్ సామర్థ్యాన్ని మించి దిగుబడులు వచ్చాయి. ఉల్లి దిగుబడులు రావడంతో మిగతా పంట ఉత్పత్తులను రాకుండా ఉల్లి పంట మాత్రమే వచ్చేలాఅధికారులు చర్యలు తీసుకున్నారు. మార్కెట్ సామర్థ్యం 10 వేల క్వింటాలు ఉంటే దాదాపు 20వేల క్వింటాళ్ల దాకా ఉల్లి ఉత్పత్తులతో నిండాయి. హైదరాబాద్,తాడేపల్లి గూడెం మార్కెట్ లలో లభిస్తున్న ధర కర్నూలు మార్కెట్‌లో లభించడం వల్ల కలిసిం రవాణా ఖర్చులు అయినా తగ్గుతాయని జిల్లాలో వుండే మొత్తం ఉల్లి పంట దిగుబడులు కర్నూలు మార్కెట్‌కు పోటెత్తాయి. రోజు రోజుకు ఉల్లి ఉత్పత్తులు పెరగడం ఆన్ లైన్ విధానం పని చేయకపోవడం వల్ల ఏమి చేయాలో అర్థం కాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య, మార్కెట్ శాఖ రాష్ట్ర అధికారులు రాజశేఖర్, జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు, ఏడిఎం నారాయణమూర్తి ,ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మి లు ఉల్లి సమస్యలను తక్షణం పరిష్కారం చేసేలా అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. శని ,ఆదివారాలు ఉల్లి పంటలు మార్కెట్‌కు తీసుకురావద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇలాంటి దిగుబడులు రావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.

దొంగతనాలు అరికట్టడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న రైతులు

వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తెచ్చిన పంటలకు రక్షణ లేకుండా పోయిందని రాత్రి పగలు నిద్ర లేకుండా పంటకు కాపలా కాయాల్సిన పరిస్థితులు ఉన్నాయని వెంటనే రైతుల పంటలకు రక్షణగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలు అరికట్టాలని రైతులు కోరుతున్నారు. కమిషన్ దారులు షాపుల్లో ఎక్కువగా కాటాలో తూకం చేస్తున్నారని వాటిని పరిశీలించాలని కొన్ని చోట్ల కేజీలలో ఉల్లి తీసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రిళ్లు దొంగతనాలను అరికట్టాలి



మార్కెట్‌లో రాత్రిళ్లు దొంగతనాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టాలి. కనీసం సిసి కెమెరాలు కూడా మార్కెట్‌లో లేవు. సిసికెమెరాలు అమర్చి రైతుల పంటలకు రక్షణ కల్పించాలి. రైతులు తెస్తున్న అరకొర పంటల్లో మళ్లీ దొంగతనాలు జరిగితే రైతుల బాధలు ఎవరికి చెప్పాలి.

- మద్దయ్య, రైతు ఉలిందకొండ.

ఆన్ లైన్ లేక టెండర్ ఆలస్యం అంటున్నారు



25 ప్యాకెట్లు ఉల్లి సరుకు తెచ్చాను. ఇప్పటికీ టెండర్ కాలేదు. అడిగితే ఆన్ లైన్ లేదు. ఇంకా ఆలస్యం అవుతుంది అంటున్నారు. నిన్నటి నుండి వేచి చూస్తున్నాను. ప్యాకెట్లలో ఉన్నాయి ఎండ గాలి తగలకుంటే ఉల్లి కుల్లే అవకాశం ఉంది. ఆన్ లైన్ సమస్యలు త్వరగా పరిష్కారం చేయాలి.

- రైతు మల్లికార్జున, పందికోన గ్రామం, పత్తికొండ మండలం.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



ఉల్లి దిగుబడి మార్కెట్‌కు భారీగావచ్చింది. ఆన్ లైన్ లేక పోవడం వల్ల కొంత సమస్య ఉంది. త్వరలో పునరుద్ధరణ అవుతుంది. ఉన్నతాధికారుల నిర్ణయాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా కార్యాలయంలో సంప్రదించ వచ్చు. ఎవ్వరూ ఆందోళన చెందకుండా సంయమనంతో ఉండాలి.

- ఆర్.జయలక్ష్మి ఎంపిక శ్రేణి కార్యదర్శి.

ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట పిపిఎస్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

గత ప్రభుత్వంలో వాడుకున్న విద్యుత్‌పై ఇంధన కొనుగోలు సర్దుబాటు(ట్రూఆప్) పేరుతో రూ.6075 కోట్ల విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి , ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా అధ్యక్షులు బి వాసుదేవయ్య, ఎం నాగరాజు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి టి మద్దిలేటి, న్యాయవాది మణిచంద్ర రాజు డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పలు సందర్భాల్లో పెంచిన కరెంటు చార్జీలను చెల్లించలేక పేద మధ్యతరగతి ప్రజలతోపాటు, సూక్ష్మచిన్న పరిశ్రమలు యజమానులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరోనా, అతివృష్టి, అనావృష్టితో ఇబ్బందుల్లో ఉన్న ప్రజలపై ట్రూఆప్ చార్జీల భారం వేయడం రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో వాడుకున్న కరెంటుపై ఇప్పుడు కరెంట్ ఛార్జీలు పెంచితే బాడుగ ఇళ్లలో ఉండి ఇల్లు ఖాళీ చేసి పోయిన వారు, మరణించిన వారూ ఉన్నారన్నారు. వారి కరెంటు బిల్లులు ఎవరు చెల్లించాలని ప్రశ్నించారు?. కరెంటు ఛార్జీలను నియంత్రిస్తాం.. తగ్గిస్తాం...అంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాటపై నిలవాలని కోరారు. కొత్త పరిశ్రమలు తెస్తాం ఉపాధి కల్పిస్తామంటూ.. ట్రూ ఆప్ ఛార్జీలు పెంచి ఉన్న పరిశ్రమలను దెబ్బతీయొద్దని కోరారు. కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని ట్రూఆప్ చార్జీలను రద్దుచేసి పేదమధ్య తరగతి ప్రజలతో పాటు సూక్ష్మ చిన్న పరిశ్రమలను కాపాడాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం యాకోబు, ఎండి. యూనుస్, సివి వర్మ, ఎ.వెంకటేశ్వర్లు, ఎన్.మద్దిలేటి, ఎన్ విజయ్ కుమార్, ఎస్.అన్వర్‌బాష, కె.శ్రీనివాసులు, ఎస్.ఆర్‌గౌడు, ఎన్ శ్రీనివాసరెడ్డి, బి.రాజు, ఎ.మధు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

పోలీసు ఆయుధాల ప్రదర్శన ప్రారంభం

- విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్‌పి బిందుమాధవ్
- 26 నుంచి 27 వరకు కొనసాగనున్న ప్రదర్శన
- ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఆయుధాల ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి జి.బిందుమాధవ్ ప్రారంభించారు. పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండటం మంచిదని ఎస్‌పి సూచించారు. ఓపెన్ హౌస్ లోని ఆయుధాల గురించి విద్యార్థులకు ఎస్‌పి అవగాహన కల్పించారు. ఎలాంటి సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి తెలిపారు. ఎస్‌పి మాట్లాడుతూ... పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈనెల 26నుంచి 27వరకు రెండు రోజుల పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు వ్యవస్థ పనితీరు గురించి , పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాల గురించి కళాశాల, పాఠశాలవిద్యార్థిని, విద్యార్థులు తెలుసు కోవాలన్నారు.

ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు: 22 రైఫిల్, 410 మస్కెట్ , 303 రైఫిల్ , 303 జిఎఫ్ రైఫిల్, 303 ఎల్ఎంజి , 762 ఎంఎం బార్, 762 ఎంఎంఎస్ఎల్ఆర్ , 762 ఎల్ఎంజి , 5.56 ఎంఎం ఇన్సాస్ రైఫిల్, ఎకె47, 9 ఎంఎం కార్బైన్ , 9 ఎంఎం ఫిస్టోల్ , 9 ఎంఎం గ్లాక్ ఫిస్టోల్, 380 రివాల్వర్ , 12 బోర్ పంప్ యాక్షన్ గన్ , 51 ఎంఎం మోటారు, యుబిజిఎల్, 38 ఎంఎం మల్టీ సెల్ లాంచర్, 303 రైట్ గన్, 1.5 పెడరల్ గ్యాస్ గన్, విఎల్ పిస్టోల్, ట్రాంచెన్ పిస్టోల్, టియర్ స్మోక్ సెల్స్, టియర్ స్మోక్ గ్రానైడ్, ఫైబర్‌లాఠీ, గ్రెనైడ్, ప్లాస్టిక్ పెల్లెట్, స్టోన్‌గార్డు, హెల్మెట్ , బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ , డే విజన్ బైనాక్యులర్ , బాంబు డిటెక్టర్ , స్పీడ్ గన్ మెషిన్, ట్రాఫిక్ సిగ్నల్ సైన్ బోర్డు, స్పీడ్ లేజర్‌గన్, నాయిస్ పొల్యూషన్ మెషిన్, ఎసిహెల్మెట్, డ్రంకెన్ డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ మెషిన్, బ్యాటెన్‌లైట్, కార్ వీల్‌లాక్, రెడియంజాకెట్, బాడీవోన్‌కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ , డ్రోన్ కెమెరాలు, వజ్రవాహనం, ఫాల్కన్ , బాంబ్ సూట్, డాగ్ స్క్వాడ్ బృందాలను తదితర ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, నారాయణ, జావేద్, ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది, నగరంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



పోలీసు ఆయుధాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎస్‌పి బిందుమాధవ్



మౌర్య హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టిజి.భరత్ ఎంపి శబరి, ఎమ్మెల్యే గౌరుచరిత

మౌర్య ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రులు

అందుబాటులో అత్యాధుని వైద్యం : వ్యవస్థాపకులు వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని దేవనగర్‌లో గాయత్రి జూనియర్ కాలేజీ ఎదురుగా ఈ శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన మౌర్య ఆసుపత్రిని కార్మిక, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖమంత్రి టిజి.భరత్, న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి. ఫరూఖ్ , కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు ,నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, ఐఎంఎ అధ్యక్షుడు కె. రామ చంద్ర నాయుడు ప్రారంభించారు. ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రాజేష్ కుమార్, డాక్టర్ కంచర్ల హరి ప్రసాద్, డాక్టర్ వాసిం హసన్ రాజ్ షేక్, డాక్టర్ ఎం.రఘు ప్రవీణ్, డాక్టర్ ప్రియా మాట్లాడుతూ మా హాస్పిటల్లో ముఖ్యంగా అత్యాధునిక పరికరలతో సాధారణ శస్త్రచికిత్స విభాగం ,ఆర్థోపెడిక్ విభాగం, కంటికి సంబంధిచిన వైద్య విభాగం, 8 పడకల ఐసియు ,అత్యవసర వైద్య విభాగం , మానసిక వైద్య విభాగం, వివిధ వసతులతో ప్రారంభించామన్నారు. నవంబర్ 1 నుండి అన్ని విభాగాల సేవలు అందుబాటులో ఉంటాయని, దీన్ని ప్రజలు వినయోగించుకోవాలని కోరారు.

మైపర్‌లో మెడికల్ కోడింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరంలోని ఏ క్యాంప్ మైపర్ ఫార్మసీ కళాశాల లో శనివారం విద్యార్థులకు మెడికల్ కోడింగ్ ప్రాధాన్యత ,ఉద్యోగ అవకాశాల గురించి ఎక్లాట్ మెడికల్ కోడింగ్ , మైపర్ అల్యూమినీ విద్యార్థులు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మెడికల్ కోడింగ్‌లో ఫార్మసీ విద్యార్థులకు చాలా ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. ఫార్మసీ లో ఏఏ సబ్జెక్టులలో ప్రావీణ్యముంటే ఏ రంగంలో రాణించవచ్చు, వర్కు అలాగే వాళ్లకు వచ్చు జీతభత్యాల గురించి ఎటువంటి ప్రమోషన్స్ ఉంటాయి ఎటువంటి జాబ్ సెక్యూరిటీ ఉంటుందన్న విషయం మీద మిస్టర్ ఎం.థామస్కేరి, ఎం.బాలు, ఎం తిరుమలేష్ . జి రోషిని మొదలగువారు విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాన్ని ముందుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్ అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్ కుమార్ న్యాక్ కోఆర్డినేటర్ రఘువీర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతికార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలి

సభ్యత్వ నమోదును ప్రారంభించిన మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదులో ప్రతికార్యకర్త నమోదు చేసుకుని కర్నూలు జిల్లా మొదటి స్థానంలో రాణించాలని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ సూచించారు. శనివారం టిడిపి కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పి.తిక్క రెడ్డి, ఎంపి బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, బిసి సెల్ రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు యాదవ్, నగర అధ్యక్షులు నాగరాజు, టిడిపి నాయకులు కెవి సుబ్బారెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సత్రం రామకృష్ణ తో కలిసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారభించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వాన్ని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యకర్తకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే రూ. 5,00000 బీమా సౌకర్యం కుటుంబానికి అందుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ పార్టీ శ్రేణులతో ఆలోచించి గతంలో రూ.రెండు లక్షల ఉన్న ఈ బీమా మొత్తాన్ని రూ.ఐదు లక్షలకు పెంచామన్నారు. కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులకోసం రూ 10,000 ఆర్థిక సాయం కూడా అందించే సౌకర్యం కల్పించామన్నారు. మొత్తంగా టిడిపి పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న కార్యకర్తకు ఇది భరోసానిస్తుందన్నారు. ఇది నామినేటెడ్ పదవుల ఆశావహులకు కూడా ప్రాథమిక అర్హత కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం నమోదు చేసుకున్న జిల్లాగా కర్నూలు రాణించాలన్నారు. జిల్లా అధ్యక్షులు పి. తిక్కారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతి రెండు ఏళ్ళకోమారు రూ.100 సభ్యత్వ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్యకర్తలు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని శాశ్వత సభ్యత్వాలను లక్ష్యగా నిర్ణయించి ఔత్సాహిక క్యాడర్ నుంచి ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 10 శాశ్వత సభ్యత్వాలను టార్గెట్గా నిర్ణయించామన్నారు. ఈ సభ్యత్వ నిధిని పార్టీ సంక్షేమ కార్యక్రమాలకు కార్యకర్తల కోసం వినియోగించనుందన్నారు. ప్రతి నలుగురు ఓటర్లలో ఒక టిడిపి కార్యకర్త సభ్యుడుగా నమోదయ్యేలా నాయకులు కృషి చేయాలన్నారు. ఐటిడిపి కార్యకర్తలు ఉత్తేజంతో ముందుకు కదలాలన్నారు. ఎంపీ నాగరాజు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కలిగి ఉంటే కార్యకర్తకు ఓ ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. కర్నూలు టిడిపి నగర అధ్యక్షుడు డిజ్జం నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు కెవి. సుబ్బారెడ్డి, కార్పొరేటర్ పద్మలత రెడ్డి, పంచలింగాల టిడిపి నాయకులు నాగేశ్వరరావు రూ.లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. ఎపి టూరిజం డైరెక్టర్ ముంతాజ్, టిడిపి నాయకులు బేతం కృష్ణుడు, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్ , వేదికపై పి.తిక్కారెడ్డి , బస్తిపాటి నాగరాజు

హైవే నిర్మాణ పనులు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జాతీయ రహదారుల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష నేషనల్ హైవేస్ అధికారులను ఆదేశించారు. శనివారం నేషనల్ హైవేస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 44 కర్నూలు - కడప రోడ్డు, సఫా కాలేజీ నుండి ఆత్మకూరు రోడ్డు, సూరత్ - చెన్నై రోడ్డు, మంత్రాలయం బైపాస్ రోడ్డు, నగరి-జడ్చర్ల రోడ్ల భూ సేకరణకు సంబంధించి సంబంధిత రైతుల రికార్డులను పరిశీలించాలన్నారు. వెంటనే వారికి నష్ట పరిహారాన్ని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బి. తాండ్రపాడు నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఔటర్ రింగ్ రోడ్డు పనులను వచ్చేనెల 15 నాటికి పూర్తి చేయాలన్నారు. సర్వీస్ రోడ్డు కావాలని కొన్ని గ్రామాల ప్రజలు విజ్ఞాపన పత్రాలు ఇస్తున్నారన్నారు. ఈ అంశంపై గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి, అండర్ పాస్ లేదా అనుకూలమైన విధంగా రోడ్డును నిర్మించేలా చూడాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబును ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్‌డిఒ సందీప్ కుమార్, నేషనల్ హైవే అధికారులు,తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణకు చర్యలు : జిల్లాలో ఆడపిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్‌లకు ఆమోదం తెలిపామన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ ముందుగా జిల్లాలో పిసిపి ఎన్‌డిటి యాక్ట్ అమలు పై వైద్యాధికారులతో చర్చించి తగు సూచనలు ఇచ్చారు. గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆడపిల్లల సంరక్షణకు జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ చల్లాకళ్యాణి, డిఎంహెచ్ఒ డాక్టర్ భాస్కర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు, ఎన్‌జిఒ ప్రతినిధి డాక్టర్ బాలమద్దయ్య, ఎస్ఐ ప్రేమ, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రాడిరెడ్డి

వైసిపి బలోపేతానికి కృషి

-నియోజకవర్గం, మండల స్థాయి కమిటీలు ఏర్పాటుకు కషి

-ఉమ్మడి కర్నూలు జిల్లా వైసిపి ఇంచార్జి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలోని నియోజకవర్గం, మండలం స్థాయి కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా వైసిపి ఇంచార్జి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కర్నూలు అర్బన్, చెన్నమ్మ సర్కిల్, నంద్యాల వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యేలు బాలనాగిరెడ్డి, వీరుపాక్షి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బీజేంద్రనాధ్ రెడ్డి, కంగాటిశ్రీదేవి, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.మోహన్ రెడ్డి, కుడా చైర్మన్ కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి, జెడ్ పి.చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఇతర ముఖ్యనాయకులు హాజరయ్యారు. పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గం, మండల స్థాయి కమిటీలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు కమిటీలు ఏర్పాటుచేసేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

ఆర్‌డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి- కౌతాళం

ప్రతి ఇంటికి ఆడపిల్ల ఉండాలని, సమాజంలో ఆడామగా తేడా లేకుండా ప్రతి ఆడపిల్లలని పెంచాలని, కౌతాళం మండల విద్యాధికారిని శోభారాణి, ఐఎఫ్ఎస్ఎస్ డైరెక్టర్ రామేశ్వరి అన్నారు. శనివారం కౌతాళం మండలం ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోసిగి ఏరియా టీం లీడర్ కృష్ణయ్య అధ్యక్షతన ఆర్‌డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఉన్నటువంటి బాలికలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎరిగేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి మండల విద్యాధికారిని శోభారాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామేశ్వరి ,శోభారాణి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువు, ఇతర అన్ని రంగాలలో బాలికలు ధైర్యంగా ముందుండాలన్నారు. బాలికలపై ఎక్కడైనా అఘాయిత్యాలకు లోను కాకుండా ఎవరికైనా ఇబ్బందులు ఉంటే చైల్డ్ నెంబరు 1098 కు లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ నెంబర్లకు ఫోన్ చేసి తమ రక్షణ పొందవచ్చన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండేంత వరకు పెళ్లి చేయరాదని ప్రతి ఒక తల్లిదండ్రులు ఆడ


ఆర్‌డిటి ఆధ్వర్యంలో ప్రదర్శన

మగ అని తేడా లేకుండా మీ పిల్లలను సమానంగా చూసుకోవాలన్నారు. వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎటిఎల్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు, సామెల్, సత్యవతి, మహిళా పోలీస్ అమృత, విద్యార్థినిల తల్లిదండ్రులు , ఆర్‌డిటి సిబ్బంది పాల్గొన్నారు.

సిఎంకు అండగా ఉందాం

ప్రజాశక్తి - ఆదోని

జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని క్లిష్ట పరిస్థితుల్లో సిఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబుకు అండగా ఉందామని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. టిడిపి సభ్యత్వాన్ని నాగనాథన్ హళ్లి గ్రామంలో శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో సిఎం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజా మన్ననలు పొందుతూ పాలన సాగిస్తున్నారన్నారు. త్వరలో సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. విరివిగా సభ్యత్వం తీసుకొని పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగనాతనహళ్లి టిడిపి నాయకులు రవికుమార్, బోయ ముకప్ప, వీరేశు,


మాట్లాడుతున్న గుడిసె అది కృష్ణమ్మ

తిరుమల రాజు, చిన్న సుధాకర్, అయ్యప్ప రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మండగిరి బాబురావు, చిన్న, చిరంజీవి, ఆంజనేయులు, బైచిగిరి రాజకుమార్, రాఘవరెడ్డి, మాంత్రికి వెంకటేష్ ఉన్నారు.

టిడిపి సభ్యత్వ కార్యక్రమానికి విస్తృత స్పందన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలం పరిధిలో బసాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,రామస్వామి పార్టీ గ్రామనాయకులు కార్యకర్తలు పాల్గొని గ్రామంలోని సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. మండలం పరిధిలో నాగనతనహళ్లిలో ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ తన సభ్యత్వం తీసుకొని ప్రారంభించి గ్రామప్రజల సభ్యత్వం నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాగనాతనహళ్లి తెలుగుదేశం నాయకులు రవికుమార్,ముకప్ప,వీరేశు,రాజు, సుధాకర్ పాల్గొన్నారు.



బసాపురంలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న వెంకటేష్‌చౌదరి, రామస్వామి

ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి -మంత్రాలయం

తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులురెడ్డి సూచించారు. శనివారం మంత్రాలయం టిడిపి ఆఫీసులో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఇన్సూరెన్స్ కల్పించిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మా సోదరులు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఐటిడిపి అధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సభ్యత్వం నమోదు చేసుకోవాలి కోరారు. క్లష్టర్ ఇన్ చార్జి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, యువ నాయకుడు మాధవరం క్రిష్ణామోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి వట్టేప్ప నరసింహులు, గురురాజు శెట్టి, హనుమంతు, నాగరాజు, చిన్న భీమా, గురురాజా, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, ఎస్‌సి సెల్ నాయకులు రవి, సుజ్ఞానం ,దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమయోదులో పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి

సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం లో ఉండాలి

టిడిపి ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి

టిడిపి సభ్యత్వ నమోదులో నియోజకవర్గ ప్రథమ స్థానంలో ఉండే విధంగా చూడాలని టిడిపి శ్రేణులకు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి సూచించారు. మండల పరిధిలోని చిలకలడోన లో టిడిపి సభ్యత్వ నమోదులో ఆయన మాట్లాడారు. రూ.వంద చెల్లించి సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు రూ.లక్షల చెక్కును అందజేస్తుందని తెలిపారు. మట్టి ఖర్చులకు రూ.10 వేల ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలడోన గ్రామ టిడిపి యువ నాయకుడు తిక్కయ్య రామకృష్ణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే బాణసంచా స్టాల్స్

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

దీపావళి పండుగ సందర్భంగా బాణ సంచా స్టాల్స్ ఏర్పాటులో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. బాణసంచా దుకాణ యాజమాన్యం, అధికారులతో సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి స్టాల్ దగ్గర 200 లీటర్ల సామర్థ్యమున్న డ్రమ్ముల్లో నీటిని ఏర్పాటు చేయించాలని, ఒక్కో దుకాణం దగ్గర ఇసుక నింపిన బకెట్లు ఉంచాలని, దుకాణానికి దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ శివ రాముడు, డిప్యూటీ తహసీల్దార్లు వీరేంద్ర గౌడ్, నిజా ముద్దీన్,


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సూర్య మోహన్ రావు, మంజునాథ్ ఉన్నారు.

తప్పుల తడకగా రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - ఆదోని రూరల్

వైసీపీ ప్రభుత్వంలో నిర్వహించిన రీసర్వే తప్పుల తడకగా చేసినట్లు పలువురు రైతులు రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పెద్దయ్య దృష్టికి తెచ్చారు. భూ సమస్యలపై కుప్పగల్లు, జాలమంచి పంచాయతీలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. పాస్‌బుక్‌లలో ఉన్న భూముల కంటే తక్కువగా నమోదైందని పలు సమస్యలపై గ్రామ సభలో రైతులు అర్జీలు ఇచ్చారు. అధికారులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ సభ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రసన్న కుమార్, వీఆర్వోలు కౌశిక్ వామన్, రావు హనుమంతరావు, రైతుల పాల్గొన్నారు.

అధికారులకు రైతు సంఘం వినతి

కుప్పగల్లు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతు సంఘం నాయకులు రీసర్వే డిప్యూటీ తాహశీల్దార్ పెద్దయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘం మండల అధ్యక్షుడు కె.శేఖర్ మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా సొంత భూములు రైల్వే భూములుగా చూపించి, ఆన్లైన్ నుండి తొలగించిన రైతుల పేర్లను ఆన్లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని



కోరారు. డిప్యూటీ తాహసిల్దార్ మాట్లాడుతూ మాకు 30 రోజుల వ్యవధి కావాలని, ఆలోగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. 30రోజుల్లోగా సమస్యను పరిష్కరించని ఎడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు సుభాన్, భోజప్ప పాల్గొన్నారు.

పశువులపై పైశాచికత్వం

కత్తితో కోసి పరారవుతున్న గుర్తుతెలియని సైకో -16 పశువులకు గాయాలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలో పశువులపై పైశాచికత్వానికి పాల్పడుతున్నాడోగుర్తుతెలియని సైకో. గ్రామంలోని ఆవులు, బర్రెలు ఎద్దులు, పొట్టేళ్లపై కత్తితో కోసి పరారవుతున్నాడు. లక్ష్మీపేట బిసికాలనీ మేకల బండ ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు సుమారు 16 పశువులు ఈ సైకో చేసిన కత్తి దాడిలో గాయపడ్డాయి. గాయపడిన తమ పశువుల రోదనలను చూసి యజమానులు వాటిని వెంటనే స్థానిక పశువైద్యశాలకు తరలించి వాటికి వైద్య చికిత్సలు చేయించారు. మనుషులపై ఇలాంటి సంఘటన జరిగితే పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది సైకో చేసిన పనేనా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా అనేది పోలీసులు త్వరగా ఛేదించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గాలింపు చర్యలు ముమ్మరం : ఎ.గంగాధర్ సిఐ గోనెగండ

గోనెగండ్లలో కొన్ని పశువులకు పొట్టపై గాయాలు చేసిన


ఎద్దును కత్తితో కోసిన అగంతకుడు

అనుమానితుల కోసం గాలింపు చేపట్టామని గోనెగండ్ల సిఐ ఎ గంగాధర్ తెలిపారు.వివిధ గ్రామాల్లో అనుమానితుల కోసం గాలింపు చేపట్టడంతో పాటు మండలంలోని చుట్టుపక్క గ్రామాలతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లకు ఇలాంటి నేరాలు జరగకుండా ముందస్తు సమాచారం ఇచ్చామని అన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే గోనెగండ్ల సిఐ ఫోన్ నెంబర్ 9121101074 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.


మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళి అర్పిస్తున్న గౌస్ దేశాయి

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- దేవనకొండ

వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు తెర్నేకల్ జగన్నాథం అనారోగ్యంతో శుక్రవారంమృతి చెందాడు. శనివారం మృతుని కుటుంబానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సంతాపాన్ని వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, వ్యవసాయ కార్మిక ,రైతు సంఘం నాయకులు శ్రీరాములు, పరమేశు, గుంతకల్లు ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, మాజీ గ్రామ సర్పంచి రాజన్న మృతుని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సాయం అందజేయాలని కోరుతామన్నారు.



టిడిపి కార్యకర్తల కుటుంబాలకు భరోసా

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా పార్టీ జెండాను నాయకులు కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు. ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు అందరూ ఆన్‌లైన్‌లో కూడా సభ్యత్వాన్ని తీసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రూ100 చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకోవడం వల్ల రూ 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు, విద్యా, ఉద్యోగ,వైద్య సహాయం పొందుతారని అన్నారు. దేశం లో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో కల్లూరు మండలం అధ్యక్షుడు,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు, గ్రామ సర్పంచి మంగమ్మ, తడకనకన పల్లె సర్పంచిసహారాబీ,పుసులూరు గొల్ల రాముడు, ప్రభాకర్ రెడ్డి, ఉలిందకొండ ఇవీ రమణ, మాదేశ్,గ్రామ నాయకులు విజయ్, మస్తాన్ నాయుడు,పివి రమణ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి..

కర్నూలు జలవనరుల శాఖ ఎస్ఇకి సాయిబాబా వినతి

ప్రజాశక్తి-ఆదోని

రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ , వ్యవసాయం అభివృద్ధికి , నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక సౌకర్యాలు ఉన్నాయని సాగునీటి వసతి ఉందని అందువల్ల ప్రాజెక్టుల నిర్మాణానికి జిల్లా నుండి అధికారులు ప్రత్యేకంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా వినతిపత్రంఇచ్చామన్నారు. జిల్లాలోని సాగునీటి వసతిని అంచనా వేస్తూ డిపిఆర్ తయారు చేయాలని జిల్లా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు శనివారం కర్నూలు జిల్లా నీటిపారుల శాఖ ఎస్ఇ బాలచంద్రారెడ్డిని కలసి ప్రత్యేకంగా వినతిపత్రం ఇచ్చామన్నారు.రాష్ట్రంలో ఒక్క కర్నూలు పార్లమెంటులోని 7 నియోజకవర్గాలకు 150 టిఎంసి నీరు అవసరముండగా కేవలం 10 టిఎంసి నీరు మాత్రమే అందుతున్నదన్నారు. దీనివల్ల కర్నూలు జిల్లా రైతులు వ్యవసాయరంగంలో అధికంగా నష్టపోతున్నారన్నారు. దీంతో రైతులు కేవలం మెట్ట వంటలపై ఆధారపడడం వల్ల దిగుబడులు లేక వలసలు పోతున్నారన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 200 టిఎంసి వరదనీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని ఈ నీటిని వాడుకోవడానికి గుంతకల్ - బళ్ళారి రహదారిలో హగరి వద్ద ఒక ప్రాజెక్టు నిర్మించి గ్రావిటీ ద్వారా వేదవతి ప్రాజెక్టుకు అనుసంధానం చేసి 60 టిఎంసి నీటిని కర్నూలు జిల్లాకు కేటాయిస్తే సుమారు ఆరు లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు.

పార్టీలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలి

ప్రజాశక్తి - ఆలూరు:

ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్‌ను ఆలూరు టిడిపి నాయకులు మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, మండల కన్వీనర్ అశోక్ యాదవ్, ఆస్పరి



తెలుగుయువత అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, ఉపేంద్ర, చంద్రలు కోరారు. శనివారం రాష్ట్ర రాజధాని అమరావతిలో టిడిపి కార్యాలయంలో వారు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ చేతుల మీదుగా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు రాష్ట్ర స్థాయి విద్యార్థి కన్వెన్షన్

- విద్యార్థి యువజనసంఘాల ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి నవంబర్ 1న విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రవిద్యార్థి కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు కొత్త బస్టాండ్ దగ్గర ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్ ,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఎఐడిఎస్ఒ రాష్ట్ర కార్యదర్శి హరీష్, ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున, పిడిఎస్‌యు నగర నాయకులు రమణలు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ సంక్షోభంలోకి నెట్టారని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు. ఆందోళనలో 23 మంది పౌరులు అందులో ముఖ్యంగా విద్యార్థులు ప్రాణాలు అర్పించి విశాఖ ఉక్కును సాధించుకున్నారన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి రాకముందు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం నిలబడతామని హామీ ఇచ్చారని, ఇప్పుడు మాట మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాకముందు చెప్పిన మాట పైన నిలబడాలన్నారు. టిడిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, సొంతగనులు కేటాయించాలని, ప్రైవేట్ పరం చేయకుండా కేంద్ర ప్రభుత్వం పైన



గోడపత్రిక విడుదల చేస్తున్నవిద్యార్థి యువజనసంఘాల

ఒత్తిడి చేయాలని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టుకోవాలన్నారు. దాంతో రాయలసీమలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్య రూపుమాపాలని చెప్పారు. అలా చేస్తేనే నిరుద్యోగులు ఆంధ్ర ప్రజలు టిడిపిని విశ్వసిస్తారని, లేదంటే రాబోయే రోజుల్లో విద్యార్థి యువజన సంఘాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్‌బాష, ఎఐడిఎస్ నాయకులు మల్లేష్, ఐసా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫసల్ బీమాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - దేవనకొండ

రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీనో సాగు చేసిన శనగ, వేరుశనగ, టమోటా, మిరప, వరి, మొక్కజొన్న తదితర పంటలకు బీమా చెల్లించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులు శనగకు ఎకరానికి రూ. 230లు, వేరుశనగకు ఎకరానికి రూ.290, మిరపకు రూ. 525, టమోటాకు రూ. 72లు, మొక్కజొన్నకు రూ. 297లు ప్రీమియం చెల్లించాలన్నారు. డిసెంబర్ 15లోపు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో డిడి రూపంలో చెల్లిం చాలని ఆయన తెలిపారు.



సిసిఐ పత్తి కొనుగోళ్లకు శ్రీకారం

ప్రజాశక్తి - ఆదోని రూరల్

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోళ్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. 15 రోజులుగా పత్తి ధరలు పతనమవుతుండడంతో ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్న ఉద్దేశంతో సిసిఐని రంగంలోకి దించింది. కేంద్రం పత్తికి ప్రకటించిన మద్దతు ధర ప్రకారం క్వింటాలుకు రూ.7521లతో కొనుగోలు చేయనుంది. సిసిఐ అధికారి గౌతమ్ మాట్లాడుతూ పట్టాదార పాస్ బుక్, ఆధార్, సెల్ నెంబర్లతో రైతులు గ్రామాల్లోనే రైతు సేవా కేంద్రాల్లో, మార్కెట్ యార్డ్ సిసిఐ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పట్టణంలో ఆరు జిన్నింగ్ మిల్లులు ఎంపిక అయ్యాయన్నారు. తేమ లేకుండా ఆరబెట్టుకొని విక్రయానికి తీసుకు రావాలన్నారు. విక్రయించిన వారం రోజుల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారన్నారు.

రీ సర్వే గ్రామసభను డిప్యూటీ కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోనీ కొత్తకోటలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి విఆర్ఒ శ్రీనివాసులు సమక్షంలో రీ సర్వే గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా డిప్యూటీ కలెక్టర్ ప్రసన్న కుమారి తనిఖీ చేశారు. సుమారు రైతుల నుండి ఆయా సమస్యల దృష్ట్యా 137 వినతులు స్వీకరించినట్లు ఆరా తీశారు. ప్రతి వినతికి పరిస్కారం చూపాల్సిన బాధ్యత మనకంతా ఉందని డిప్యూటీ కలెక్టర్ మీడియాలో పేర్కొన్నారు.

జి జి హెచ్‌కు 2 పోర్టబుల్ అల్ట్రా సౌండ్ మిషన్‌లు విరాళం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 2 పోర్టబుల్ అల్ట్రాసౌండ్ మిషన్‌లను ప్రారంభించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అమెరికా లోని చికాగోలో నివసించే 1962-1963 బ్యాచ్ కు చెందిన కర్నూలు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు కృష్ణారెడ్డి , అరుణ దంపతులు తమ మాతృమూర్తి పెన్నబడి గంగులమ్మ జ్ఞాపకార్థం రూ.30 లక్షల విలువైన వివిధ ఎక్విప్‌మెంట్స్‌ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి విరాళంగా ఇచ్చారన్నారు. అందులో భాగంగా శనివారం గైనిక్ , ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాలకు విలువైన వైద్య పరికరాలు పోర్టబుల్ రెండు అల్ట్రాసౌండ్ మిషన్లను గైనిక్, , ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాలలో ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రి గైనిక్ విభాగంలో గర్భవతులకు కాన్పు సమయంలో పేషంట్ దగ్గరికి వెళ్లి స్కానింగ్ చేయడానికి వీలు ఉంటుందని తెలిపారు. గుండె రేటు మార్పులు వచ్చినపుడు కారణాలు తెలుసుకోడానికి ఉపయోగిస్తారన్నారు. రెండో అల్ట్రా సౌండ్ మిషిన్ క్యాజువాలిటీ విభాగానికి వచ్చే ఎమర్జెన్సీ కేసులకు పేషెంట్ల దగ్గరికి వెళ్లి స్కానింగ్ చేయడానికి వీలు ఉంటుందని తెలిపారు. ఆర్ఐసియు వెంటిలేటర్ మీద ఉండే కేసులకు కూడా పోర్టబుల్ అల్ట్రాసౌండ్ ద్వారా స్కానింగ్ చేసే వీలు ఉంటుందని తెలిపారు. త్వరలో ఇన్ఫెర్టిలిటీ విభాగం అందుబాటులోకి రానున్నట్లు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇన్ఫెర్టిలిటి క్లినిక్‌లో భాగంగా ఓవులేషన్ ఇండక్షన్ చేయడానికి లాప్రోస్కోపీ , ఇన్వెస్టిగేషన్స్ చేయడానికి అల్ట్రా సౌండ్ ఉపయోగపడుతుందని తెలిపారు. లెవల్1 ఇన్ఫెర్టిలిటి క్లినిక్ ప్రారంభానికి ఇది ఉపయోగ పడుతుందన్నారు. ఇది సక్సెస్ అయితే కృత్రిమ గర్భధారణ విభాగం రూ.20 లక్షలతో ప్రారంభానికి కృషి చేసేందుకు దాతలు ముందుకు వస్తామన్నారని తెలిపారు. పేషంట్స్ అటెండర్ బిల్డింగ్ కోసం రూ.మూడు కోట్లు ఇవ్వడానికి ఇద్దరు పూర్వపు వైద్యులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. సెంట్రల్ ఫార్మసీ కోసం రూ. కోటి విలువగల బిల్డింగ్ కొరకు ప్రపోజల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ , జిల్లా కలెక్టర్ అప్రోవల్ తీసుకొని త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. గైనిక్ , రేడియాలజీ, ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు అత్యాధునిక వైద్య పరికరాలు అందజేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగపు హెచ్ఓడి డాక్టర్ శ్రీ లక్ష్మి, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెఓడి, డాక్టర్ రామ్ శివ నాయక్, రేడియాలజీ విభాగపు హెఓడి డాక్టర్ రాధారాణి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్‌హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివ బాల నగాంజన్, డాక్టర్‌కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

ఫీజుల పేరుతో విద్యార్థులను వేదిస్తే క్రిమినల్ కేసులు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



మాట్లాడుతున్న టి.నరసింహా

కర్నూలు జిల్లాలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలలో జెఎన్‌టియు అధికారులు పర్యటించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో టెక్నికల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులతో జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో టెక్నికల్ విద్యకు సంబంధించి ప్రయివేట్ కాలేజీల యాజమాన్యం అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తూ విద్యార్థులను మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పేడుతున్నా జెఎన్‌టియు అధికారుల పరవేక్షణ చేయడంలో విఫలమయ్యారని అన్నారు. జెఎన్‌టియు అధికారులు కేవలం సీట్లకే పరిమితం అయ్యారని, యూనివర్సిటీ దాటి ఇంజనీరింగ్ కాలేజీలు పర్యవేక్షించడం లేదన్నారు. అలా అధికారులు పర్యవేక్షణకు రాకపోవడం వల్లే చాలా ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అర్హత లేని అధ్యాపకులతో విద్య బోధించడం వల్ల విద్యార్థుల్లో సరైన నైపుణ్యం ఉండడం లేదన్నారు. కళాశాలల మౌలిక వసతులకు సంబంధించి విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతి గదులు ల్యాబ్ లు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోయినా లక్షలకు లక్షల ఫీజులు మాత్రం దండుకుంటూ విద్యను వ్యాపారం చేయడం మొదలుపెట్టారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలపై పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసి ఏవైతే నిబంధనలకు విరుద్ధంగా ఉన్నటువంటి కళాశాలలను తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టెక్నికల్ విద్యార్థుల పిఎస్ ఎస్ 12 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ టెక్నికల్ కమిటీ జిల్లా కన్వీనర్‌గా అమర్ , కో- కన్వీనర్లు హర్ష, మనోహర్, ఆదిత్య, వివేక్, కమిటీ సభ్యులుగా హేమంత్, తేజ, అభిషేక్, నిఖిల్, జితేందర్ ఎన్నుకున్నారు.

ముగిసిన అథ్లెటిక్స్ పోటీలు

ఓవరాల్ ఛాంపియన్ కర్నూలు విజయనగరం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

రెండు రోజుల పాటు నగరంలో జరిగిన 68వ రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా జూనియర్ కళాశాలల డివిఇఒ పరమేశ్వర్ రెడ్డి, ఆర్ఐఒ గురువయ్య శెట్టి, టౌన్ జూనియర్ కళాశాల ప్రిన్సిల్ సుంకన్న, కెవిఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ లాలప్ప , రాష్ట్ర ఎస్‌జిఎఫ్ క్రీడల పరిశీలకుడు డాక్టర్ బాబు చిత్తూరు, కర్నూలు జిల్లా అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రటరీ హర్షవర్ధన్ పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. డివిఇఒ పరమేశ్వర్ రెడ్డి, ఆర్ఐఒ గురువయ్యశెట్టి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ భవిష్యత్తులో ముందుకు సాగాలని కోరారు. జాతీయస్థాయి పోటీలలోనూ రాణించాలని సూచించారు. 100 మీటర్ల పరుగులో గెలుపొందిన క్రీడాకారులకు రూ. 1000 బహుమతి ప్రదానం చేశారు. వ్యక్తిగత ప్రోత్సాహకాలను ఇచ్చారు. అండర్-19 ఎస్‌జిఎఫ్‌సెక్రటరీ హర్షవర్ధన్ మాట్లాడుతూ బాలికల బాలుర అన్ని ఏవెంట్స్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పిడిలు ఓబన్న, లక్ష్మయ్య, బిల్లాశీను, రాజశేఖర్, బాష, మాలిక్, రమేష్, రాము పాల్గొన్నారు.

విజేతల వివరాలు : బాలుర విభాగంలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం, శ్రీకాకుళం ద్వితీయ స్థానం, ఈస్ట్ గోదావరి తృతీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం విజయనగరం, విశాఖపట్నం ద్వితీయ స్థానం శ్రీకాకుళం తతీయ స్థానం సాధించారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ కర్నూలు జిల్లా కైవసం చేసుకున్నారు. బాలుర విభాగంలో టోర్ని బెస్ట్ అథ్లెట్ గా ఎస్. వెంకటేష్ (కర్నూల్) బాలికల విభాగలో విశాఖ పట్నంకు చెందిన త్రిష నిలిచారు.

ప్రతి కార్యకర్తకు టిడిపి భరోసా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి ప్రతి కార్యకర్తకు ధైర్యం, భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన నివాసంలో పార్టీ సభ్యత కార్యక్రమాన్ని శనివారం ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొని ప్రారంభించారు. శాశ్వత సభ్యత్వం కింద లక్ష రూపాయలు చెల్లించి ఎమ్మెల్యే బివితో పాటు మరో 14 మంది నమోదు చేసుకున్నారు. టిడిపి సీనియర్ కార్యకర్త మునూరుద్దీన్‌తో సభ్యత నమోదును చేయించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆవిర్భవించిన టిడిపి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తోందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఇక నుంచి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు. వెంకటరామిరెడ్డి, కాసిం వలి, సుధీర్, నరసన్న గౌడ్, జగదీష్, కేటి వెంకటేష్, బసవరాజ్, ముల్లా, జాహిద్, గట్టు అల్తాఫ్, వీరేంద్ర, నాగన్న, వలి, తిరుపతయ్య నాయుడు, మల్లయ్యలు శాశ్వత సభ్యత్వం చేసుకున్నారు. కార్యక్రమంలో బందే నవాజ్, బేతాళ బడే సాబ్, నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి

నగరపాలక అధికారులతో మంత్రి టిజి. భరత్ సమీక్ష
మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణానికి చర్యలు
ట్రాఫిక్ రద్దీ నివారణకు రహదారుల నిర్మాణం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్, శాఖల మంత్రి టిజి. భరత్ ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత సచివాలయ అడ్మిన్లతో మంత్రి సమావేశ మయ్యారు. సచివాలయ సిబ్బంది స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఏవైనా కష్టతరమైన సమస్యలుంటే తమ దష్టికి తీసుకోరావాలని సూచించారు. అధికారులతో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ముందుగా గత నెల 30న నిర్వహించిన సమీక్షకు సంబంధించిన పనుల పురోగతిని మంత్రికి అధికారులు వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి ఇంటికి పగటి పూటే నీరు అందించే లక్ష్యానికి సంబంధించి పురోగతి, చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు. పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అర్బన్ డెవలప్మెంట్‌పై మంత్రికి అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య పరి ష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని,ట్రాఫిక్ రద్దీ నివారణకు రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు చర్యలు తీసు కుంటున్నామని వెల్లడించారు. బళ్ళారి చౌరస్తా నుండి బస్టాండ్ వద్దకు ఎస్‌ఎపి క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికి సంబంధించిన అనుమతుల ప్రక్రియ ఐజి స్థాయిలో ఉందని, త్వరలో అన్ని పూర్తయి పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల వద్ద మలుపు విస్తరణకు సంబంధించి ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలిస్తారని, దుకాణదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తామన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట వరకు రహదారి విస్తరణకు సంబంధించి, స్థల బాధితులకు న్యాయం చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధులకు గైర్హాజర్, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ఏ ప్రాంతానికి ఎంత నీరు సరఫరా అవుతున్నాయనే సమాచారం ప్రస్తుతం లేదని, అందుకోసం విజయవాడ కార్పొరేషన్ చేపట్టిన విధంగా స్కాడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని, ఆనంద్ థియేటర్ ఎదుట హంద్రీనది తీరాన, బుధవారపేట ప్రాంతాల్లో పార్కుల నిర్మాణానికి అడుగులు వేస్తున్నా మన్నారు. అన్యాక్రాంతం అయిన పార్కులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసు కుని, అభివృద్ధి చేస్తామన్నారు. కమి షనర్ ఎస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఇ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, డిసిపి సంధ్య, సూపరింటెండెంట్ సుబ్బన్న, రామకృష్ణ, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగర సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్ కు ఐద్వా వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



కర్నూలు నగరంలో నెలకొన్న మంచినీటి, డ్రైనేజీ సమస్య, కుక్కల బెడద, దోమల నివారణ చర్యలు తీసుకొని ప్రజల్ని కాపాడాలని ఐద్వా, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబుకు ఎన్.అలివేలు, అరుణ, కెఎస్ పద్మ, పిఎస్ సుజాత, బంగిపద్మ, అమీనా, వై. నగేష్, ఎస్.హుస్సేన్ బాషా కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ అనేక కాలనీలలో పాతకాలంలో నిర్మించిన డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసం అవడం వల్ల ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోయిందన్నారు. ఇందిరా గాంధీ నగర్‌లో మెయిన్ రోడ్డు నుండి సుందరయ్య భవన వరకు డ్రెయినేజీ పూర్తిగా పాడైపోవడం , ఆక్రమణకు గురవడం వల్ల మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుందన్నారు. వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ రోడ్డు సమస్యతో తీవ్రంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, చాలా వీధులలో మురుగునీరు ఖాళీ స్థలాలలో పెద్ద గుంటలుగా మారి అందులో దోమలు విపరీతంగా ఉత్పత్తి అవుతున్నాయన్నారు. గతంలో దోమల నివారణకు లార్వా ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకునేవారు ప్రస్తుతం పొగతో సరిపెట్టడం వల్ల దోమల నివారణ నుండి ప్రజల రక్షించడంలో మున్సిపల్ కార్పొరేషన్ ఘోరంగా వైఫల్యం చెందుతుందని తెలిపారు. నగరంలో సిపి రోడ్లపై గుంతలు పడిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మంచి నీళ్లు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు బంద్ అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. నగర శివారులలో, కల్లూరు ప్రాంతం లో మంచినీళ్లు రెండు రోజులకు మూడు రోజులకు ఒకసారి కూడా అందిస్తున్నారన్నారు. నగరంలో వీధి కుక్కలను నివారించడంలో పూర్తిగా పట్టించుకోని కారణంగా చాలామంది పిల్లలను, ప్రజలను వీధి కుక్కల కాటుకు గురై హాస్పిటల్ పాల్ కావాల్సి వస్తుందన్నారు. బైక్ పై వెళ్లే వాళ్లను కూడా వెంబడిస్తున్నాయన్నారు. నగరంలో వీధులలో భారీగా ఆవుల మందలు ఉంటున్నాయి. వాటి వల్ల రోడ్లపైన అంతరాయం కలుగుతుందన్నారు. వాటిని వారి ఓనర్లకు చెప్పి రోడ్డుపైన సంచరించకుండా నివారించాలని కోరారు. నగరంలోని ప్రజలందరికీ ప్రతిరోజు ప్రజలకు అనుకూలమైన సమయంలో మంచినీరు అందించాలని, గుంతలు పడిన సిసి రోడ్లను వెంటనే పునర్నిర్మాణం చేయాలని, వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని, ఆవులను రోడ్లపై వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు డ్రైనేజీలను శుభ్రం చేసి డ్రైనేజీలు పాడైన చోట డ్రైనేజీల నిర్మాణం చేపట్టి దోమల బారి నుండి ప్రజలను కాపాడాలని కోరరు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి కార్పొరేషన్ దిగ్బంధనం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

నేడు జెవివి జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు లోని ఏ క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి జెవివి చెకుముకి సంబరాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిడి సుధీర్ రాజు పి.ఖాజా హుస్సేన్, జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ బడే సాహెబ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్‌పాల్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని దాదాపు 15 మండలాల్లో అనేక పాఠశాలల్లో 15 వేల మంది విద్యార్థులకు పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. అక్టోబర్ ఒకటిన మండల స్థాయిపరీక్ష నిర్వహించి పూర్తి చేసామున్నారు.

ఈనెల 27న జరిగే చెకుముకి సంబరాలకు 46 టీములు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ సంబరాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కేంగర మోహన్ కూడా ఉన్నారు.

ప్రత్యేక డయాలసిస్‌తో కంప్లీట్ రికవరీ

మెడికవర్‌లో కోలుకున్న కిడ్నీఫెయిల్యూర్ పేషెంట్



ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు నగర వాసి దినేష్ కుమార్‌నైక్ గత పది రోజుల నుంచి జ్వరంతో, ఒళ్లునొప్పులుతో బాధపడుతూ సమీపంలోని ఒక ఆర్ఎంపి డాక్టర్‌ను కలిశారు. ఆ డాక్టర్ ఇచ్చిన ఐఎం (intra muscular right hip) ఇన్‌జక్షన్ వలన కండరాల ఇన్ఫెక్షన్ అయింది. కండరాల ఇన్ఫెక్షన్ వలన కిడ్నీఫెయిల్యూర్ ఎయె బ్లాక్ యూరిన్ రావడంతో మేడికవర్ హాస్పిటల్‌కు వచ్చారు. డాక్టర్ సిద్ధార్థ్ హెరూర్క కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ దినేష్ కుమార్‌ను ఎమర్జెన్సీ వార్డులో జాయిన్ చేసి శరీరంలో సిపికె లెవెల్ అధికంగా పెరిగి 55,000కు చేరుకొని బ్లాక్ యూరిన్ రావడంతో ఐసియులో 10 రోజులు ప్రత్యేక డయాలసిస్ (Online HDF) ద్వ సిపికె లెవెల్ తగ్గించారు. కిడ్నీని పూర్తిగా రికవరీ చేసి, డాక్టర్ భార్గవ్ కన్సల్టెంట్ జనరల్ సర్జన్ కుళ్లిపోయిన కండరాలను తొలగించారు. ప్రత్యేక డయాలసిస్‌ని కంటిన్యూ చేసి కిడ్నీని రికవరీ చేసారు. డాక్టర్ సిద్ధార్థ్ హెరూర్క కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ దినేష్ కుమార్ హాస్పిటల్‌లో జాయిన్ అయినా రోజు 20ఎంఎల్ యూరిన్ మరియు 14 క్రీతినినే తో వచ్చాడు కిడ్నీ రికవరీ చేసిన తరువాత 4liter యూరిన్ , 0.9 క్రీతినినే (Normal) తో వచ్చి రికవరీ డిశ్చార్జ్ అయ్యాడు. మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు క్లస్టర్ హెడ్ డాక్టర్ వై. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి లోకల్ ఆరెంపీ వాళ్ళు ఇచ్చే ఇంజక్షన్ తీసుకునేముందు జాగ్రత్త వహించాలన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులతో మెడికవర్ హాస్పిటల్స్ 24/7 అందుబాటులో ఉంది. చికిత్స అందిస్తూ సరైన సమయంలో సరైన వైద్యం, అత్యాధునిక సదుపాయాలతో మన మెడికవర్ హాస్పిటల్స్ లో ఉండటం వల్ల ఈ రోజు దినేష్ కుమార్‌ను కాపాడగలిగామని తెలిపారు.

తగినంత మొత్తంలో ఉల్లిని తెప్పించండి

రైతులకు మంచి ధర వచ్చేలా చూడండి: జెసి నవ్య

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



కర్నూలు ఉల్లిగడ్డల మార్కెట్‌యార్డును కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య శనివారం సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులకు సరైన ధర లభించేటట్లు చూస్తామని తెలిపారు. కర్నూలు మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు , మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉల్లిని డిమాండుకు సరిపడా మాత్రమే తెప్పించుకొని రైతుకు సరియైన ధర లభించే విధంగా చూడాలని కమిషన్ ఏజెంట్లను , మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. గుంటూరు నుండి సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు జి.రాజశేఖర్. కడప సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు సి. రామాంజనేయులు, జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఎ.నారాయణ మూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్. జయలక్ష్మి, కర్నూలు కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ బజార్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ , సి.క్యాంప్ రైతు బజార్ సమీపంలో మహిళా మార్ట్ ప్రాంగణంలో మహిళా సంఘాలు చేస్తున్న జీవనోపాధి యూనిట్స్‌తో మెప్మా అర్బన్ మార్కెట్ శనివారం ఏర్పాటు చేశారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ నాగ శివలీల , టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట లక్ష్మీ , సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి , టిఎంసిలు సుధాకర్, భారతి, సిఇఒలు, అర్ పి లు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ అర్బన్ మార్కెట్ లో 28 ఉత్పత్తులకు సంబంధించిన యూనిట్స్ వారు స్టాల్ లు ఏర్పాటు చేశారు. స్టాల్స్ మొత్తం కలిపి సుమారుగా రూ.70 వేల వరకు అమ్మకాలు జరిగాయి. ప్రతి నెల అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం వలన సంఘ సభ్యులు చేసేటవంటి యూనిట్స్ అందరికీ తెలియడం తో పాటు వారికి మార్కెటింగ్ కూడా కల్పిస్తామని తెలిపారు.

మల్లికార్జున వైన్ షాప్ షిఫ్ట్ చేయాలి: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని మార్కెట్ యాడ్ దగ్గర సుందరయ్య జంక్షన్‌లో ఉన్న మల్లికార్జున వైన్స్ (జిఎస్ఎల్ నెంబర్ 6) షాపును వెంటనే అక్కడినుండి తరలించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, నగేష్ లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. మెయిన్ రోడ్డు పైన గుంపులు గుంపులుగా వైన్ తీసుకొని అక్కడే సేవించడం ద్వారా నిత్యం పక్కనే ఉన్న హాస్పిటల్స్‌కు వస్తున్న రోగులకు, రోడ్డుపై తిరిగే ప్రజలకు, విద్యార్థులకు తీవ్రమైన అంతరాయం కలుగుతుందని తెలిపారు. సాయంత్రం ,మధ్యాహ్నం సమయంలో పూర్తిగా ట్రాఫిక్ కూడా స్తంభించి పోతుందని తెలిపారు. మైన్ రోడ్డుపైన ప్రజలకు తీవ్రంగా ఇబ్బంది కలుగుతున్న వైన్ షాపును వెంటనే అక్కడినుండి షిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే అక్కడే ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

ర్యాగింగ్ ను శాశ్వతంగా నిర్మూలించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మెడికల్ కళాశాలలో ర్యాగింగును శాశ్వతంగా నిర్మూలించాలని ఎస్‌సి, ఎస్‌టి,బిసి మైనార్టీ మహిళ ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని 48 అవార్డు రోజా వీధిలో ర్యాగింగ్ వద్దు భవిష్యత్తు ముద్దు అంటూ రాగింగ్ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టెమ్మ, మరియమ్మ , వెంకట లక్ష్మమ్మ, ఫాతిమా ఫరీదా అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

గడియారం ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించండి

డిసిసి అధ్యక్షుడు పి మురళీకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



గడియారం హాస్పిటల్‌లో వసతులు కల్పించాలని కోరుచూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానిబాషతో కలిసి ఆయన మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఘన చరిత్ర కలిగిన గడియారం హాస్పిటల్లో గతంలో కొన్ని వందల డెలివరీలు జరిగేవన్నారు. కాలక్రమేనా అక్కడ వైద్యులు, సిబ్బంది, వసతులు లేక డెలివరీ కేసులు తగ్గుతూ వస్తున్నాయన్నారు. దీనికి కారణం వైద్యులు, సిబ్బంది, సదుపాయాల కొరత అన్నారు. తక్షణమే ఒక గైనకాలజిస్టును, ఒక పీడియాట్రిస్టును, ఒక జనరల్ ఫిజీషియన్‌ను, సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో , ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌సి బజారన్న, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, జిల్లా ఎస్‌సి సెల్ మాజీ అధ్యక్షులు ఇ.లాజరస్, సిటీ మైనార్టీ సెల్ మాజీ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి మాజీ కార్యదర్శులు బి.సుబ్రహ్మణ్యం, షేక్ ఎజాస్ అహ్మద్, పశుపల ప్రతాపరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

డోన్ ఎమ్మెల్యే కోట్లను కలిసిన ఇరిగేషన్ ఎస్ఇ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

నీటిపారుదల శాఖ ఎస్ఇ బాలచంద్ర రెడ్డి శనివారం డోన్ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర నాయకులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే జయ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గుండ్రేవుల నిర్మాణం జరిగితే కర్నూలు, కడప రైతులకు ప్రజలకు తాగు సాగు నీరు పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఎస్ఇ మాట్లాడుతూ అందుకు తగిన విషయాలను ఉన్నతాధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజల ప్రాణాలు కాపాడండి :సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో 3వ వార్డులో వంగిపోయిన ఇనప కరెంటు స్తంభాన్ని తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం గ్రామ నాయకులు ఎస్.మధుసూదన్ మహేష్ డిమాండ్ చేశారు. శనివారం నన్నూరు గ్రామంలో మూడో వార్డు కాలనీవాసులతో కలిసి విద్యుత్ స్తంభం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే పాతకాలంనాటి కరెంటు స్తంభం పూర్తిస్థాయిలో కింది పడిపోయే విధంగా ఉందన్నారు. ఇనుప స్తంభాన్ని తొలగించి వెంటనే అక్కడ సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎఇని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వెంకటేశ్వర్లు. శేఖర్, గోపాల్ రెడ్డి, ఫాతిమాబీ, హలీమాబీ, జహారాబీ, హసీనాబీ, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.